# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 12.07.2025 | 24 క్యారెట్లు 9,901.00 | కిలో వెండి 1,21,100 | 31 °C | సంపుటి:3 | సంచిక:194

www.vishalabharati.com


## రాజాసింగ్ సేవలకు థ్యాంక్స్

### రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది

- ఈ మేరకు సమాచారాన్ని ఆయనకు పంపించింది
- భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు
- ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు
- రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు లేఖ ఇవ్వాలని స్పష్టం
- రాజాసింగ్ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని భావించారు

2 లో



### తెలుగు అమ్మ అయితే.. హిందీ పెద్దమ్మ

## పవన్ కల్యాణ్

**రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

- ఈ వేడుకల్లో ఆయన హిందీని రాష్ట్ర భాషగా సమర్థించారు
- పవన్ కల్యాణ్ హిందీని రాష్ట్ర భాషగా అభివర్ణించారు
- విధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుందని పేర్కొన్నారు
- అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందని అన్నారు
- హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు

2 లో



### మహిళా సంఘాలకు

## గుడ్ న్యూస్

### అప్పుల కోసం చెల్లించిన వడ్డీలు జమ చేయాలని నిర్ణయించింది

- దీనికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేసింది
- డ్వాక్రా సంఘాలకు వడ్డీల్లేని రుణాలు, ఇప్పటి వరకు చెల్లించిన వడ్డీలు విడుదల
- దీని కోసం 344 కోట్ల రూపాయల సెర్ప్ నిధులు
- సంబంధించిన చెక్‌లను ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు అందజేస్తారు
- దీని వల్ల మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్య వృద్ధి

స్టేట్ బ్యూరో, విశాలభారతి: తెలంగాణలోని మహిళా స్వయం సంఘాలకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. వారు తీసుకున్న అప్పుల కోసం చెల్లించిన వడ్డీలు జమ చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేసింది. దీంతో అప్పులు తీసుకున్న మహిళా సంఘాల ఖాతాల్లో ఈ వడ్డీ

మిగతా 2 లో



- బీజేపీ తో రాజాసింగ్ బంధం ముగిసింది
- రాజాసింగ్ రాజీనామాను పార్టీ చీఫ్ ఆమోదించారు
- ఎమ్మెల్యే పదవి పైన అనర్హత వేటు దిశగా పార్టీ ఆలోచన
- బీజేపీతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు రాజాసింగ్
- పార్టీ అధికారంలోకి రావాలనే తన ఆలోచనను పంచుకున్నారు
- తన భవిష్యత్ లక్ష్యం ఏంటో తేల్చి చెప్పారు

2 లో


## చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే: రాజాసింగ్

### 5 రూపాయలకే

## అల్పాహారం

- రేవంత్ సర్కార్ పేదల కోసం ఇందిరమ్మ క్యాంటీన్లను మళ్ళీ తెస్తోంది
- హైదరాబాద్‌లో కేవలం ఐదు రూపాయలకే టిఫిన్ అందించేందుకు ప్రణాళికలు
- అన్నపూర్ణ క్యాంటీన్లను ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్పు
- మెనూలో ఇడ్లీ, ఉప్మా, పొంగల్, పూరీలతో పాటు మిల్లెట్ టిఫిన్లు
- ఈ పథకం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుంది
- హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మెనూ సిద్ధం చేసింది

2 లో






### మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు:

## డిప్యూటీ సీఎం మల్లు

- మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు, జనాల్లోకి సైతం వెళ్లడం లేదు
- వైసీపీ అధినేత వైఎస్ జగన్ జనాల్లోకి వెళ్తున్నారు
- బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోతున్నాయి
- అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు
- రూ. 2 లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయము

స్టేట్ బ్యూరో, విశాలభారతి: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన జనాల్లోకి

మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం
12.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com



## ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

ఇబ్రహీంపట్నం, విశాలభారతి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి, కందుకూరు మండలం కొత్తగూడ పంచాయతీ సెక్రెటరీలను జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి శుక్రవారం సస్పెండ్ చేశారు. గట్టుఇప్పలపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న డి. అనిత విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కారణంగా కలెక్టర్ సస్పెండ్ చేశారు. అదేవిధంగా కందుకూరు మండలం కొత్తగూడ పంచాయతీలో విధుల పట్ల, ఎన్నికల ఓటర్ లిస్ట్ నిర్వహణలో నిర్లక్ష్యం తో తప్పిదం చేసిన విషయంలో ఆర్.ఉమాదేవి సస్పెండ్ చేశారు.




## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మేడిపల్లి, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 1వ డివిజన్ ద్వారకా ఫేస్ -1 లో సిసి రోడ్డు శంకుస్థాపన చేసిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , వారితో పాటు బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర, మాజీ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్ మరియు కుర్రి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలకు గుడ్ న్యూస్

**(మొదటి పేజీ తరువాయి)**
నగదు జమ చేయనున్నారు.
తెలంగాణలోని డ్వాక్రా సంఘాలకు వడ్డీల్లేని రుణాలు, ఇప్పటి వరకు చెల్లించిన వడ్డీలు ప్రభుత్వం విడుదల చేసింది. దీని కోసం 344 కోట్ల రూపాయల సెర్ప్ నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఇందులో 300 కోట్లు గ్రామీణ మహిళ సంఘాలకు కోసం కేటాయిస్తారు. మిగిలిన 44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు ఇవ్వబోతున్నారు.
ఈ శనివారం నుంచి ఆయా మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నారు. దీనికి సంబంధించిన చెక్‌లను ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు అందజేస్తారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్ని నియోజకవర్గాల ప్రజాప్రతినిధులకు ఆదేశాలు వెళ్లాయి. నియోజకవర్గాల్లో వడ్డీ జమ చేసే చెక్కులతోపాటు ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు సైతం



పంపిణీ చేయనున్నారు.
వడ్డీలేని రుణాలను బీఆర్ఎస్ ఆపేసిందని మహిళా స్వయంసహాయక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేసీఆర్ పెట్టిన రూ. 3000 కోట్లకుపైగా బకాయిలను తాము విడుదల చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సకాలంలో వడ్డీలేని రుణాల చెల్లిస్తున్నట్టు పేర్కొన్నారు. దీని వల్ల మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్య వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.
తాము మాత్రం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రుణాలు ఇచ్చేందుకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్టు పేర్కొంటోంది. అంతేకాకుండా వారిని కోటీశ్వరులను చేసేందుకు కూడా ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. మహిళా సంఘాల పరిధి మరింత పెంచేందుకు కూడా చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 18 ఏళ్లు దాటిన వాళ్లు మాత్రమే ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఉండేది. దాన్ని 17 ఏళ్లకు తగ్గించారు. మరోవైపు 50 ఏళ్లు దాటిన వారిని కూడా ఈ గ్రూపుల్లో చేర్చుకునే వాళ్లు కాదు. కానీ ఆ ఏజ్ లిమిట్‌ను తీసేసినట్టు ప్రభుత్వం చెబుతోంది. తెలంగాణలో 17 ఏళ్లు దాటి యువతి నుంచి ఏ వయసు వాళ్లైనా ఈ సంఘాల్లో చేరవచ్చు.

## మా ప్రభుత్వంలో పవర్ షేరింగ్ లేదు: డిప్యూటీ సీఎం మల్లు

**(మొదటి పేజీ తరువాయి)**
సైతం వెళ్లడం లేదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జనాల్లోకి వెళ్తున్నారని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోయాయంటూ మండిపడ్డారు.
కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ ఏమి లేదని స్పష్టం చేశారు. అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు. అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుందని చెప్పారు. సన్నం బియ్యం పథకం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలోగా రేషన్ బియ్యం పక్క దారి పట్టడం లేదని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పేరిట చేపట్టిన ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు వేల బస్సులు కొనేందుకు తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని వివరించారు.
ఇక ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయన్నారు. మూసి సుందరీకరణ తమ ప్రభుత్వం హయంలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుందని ఆయన



కుండ బద్దలు కొట్టారు. అందుకు సంబంధించి అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుందన్నారు.
తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో చోటు చేసుకున్న సిగాచి సంస్థలో ప్రమాదంపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పని తీరు పట్ల ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

## చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే: రాజాసింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బీజేపీ తో రాజాసింగ్ బంధం ముగిసింది. బీజేపీ నుంచి వరుసగా గెలిచిన రాజాసింగ్ రాజీనామాను పార్టీ చీఫ్ ఆమోదించారు. ఇక, ఇప్పుడు రాజాసింగ్ ఎమ్మెల్యే పదవి పైన అనర్హత వేటు దిశగా పార్టీ నాయకత్వం ఆలోచన చేస్తోంది. తన రాజీనామా ఆమోదం పైన రాజాసింగ్ స్పందించారు. ఒకింత ఎమోషనల్ అయ్యారు. బీజేపీతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ అధికారంలోకి రావాలనే తన ఆలోచనను పంచుకున్నారు. ఇక, తన భవిష్యత్ లక్ష్యం ఏంటో తేల్చి చెప్పారు.
బీజేపీకి రాజాసింగ్ చేసిన రాజీనామాను పార్టీ ఆమోదించింది. ఈ నిర్ణయం పైన రాజాసింగ్ స్పందించారు. సరిగ్గా 11 ఏళ్ల క్రితం తాను బీజేపీలో చేరానని గుర్తు చేసుకున్నారు. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం మరియు హిందూత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో.. తాను బీజేపీలో చేరానని పేర్కొన్నారు. బీజేపీ తనపై విశ్వాసం ఉంచి, వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్ ఇచ్చిందని వివరించారు. తన విజయానికి సహకరించి.. తనకు మద్దతుగా నిలిచిన పార్టీ నేతలకు రాజాసింగ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోజు తన రాజీనామాను పార్టీ చీఫ్ నడ్డా ఆమోదించారని చెప్పారు.
తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు



చేయాలనే కలతో పగలు మరియు రాత్రి అవిశ్రాంతం పనిచేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధ ..పోరాటాలను తాను ఢిల్లీ నాయకత్వానికి తెలియజేయలేకపోయానన్నారు. తాను ఏ పదవి .. వ్యక్తిగత లాభం కోసం తీసుకోలేదని స్పష్టం చేసారు. తాను హిందుత్వకు సేవ చేయటానికే పుట్టానని.. తన చివరి శ్వాస వరకు దాని కోసమే పని చేస్తానని తేల్చి చెప్పారు. పూర్తి అంకితభావం మరియు నిజాయితీతో, తాను ఎప్పుడూ హిందూత్వం తో పాటుగా జాతీయవాదం .. సనాతన ధర్మ రక్షణ కోసం పని చేస్తానని ప్రకటించారు. సమాజ సేవ ..హిందూ సమాజ హక్కుల కోసం తన చివరి శ్వాస వరకు నా గొంతును వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ స్పష్టం చేసారు. ఇక, రాజకీయంగా రాజాసింగ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు.. ఏ పార్టీలోకి ఎంట్రీ ఇస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## తెలుగు అమ్మ అయితే.. హిందీ పెద్దమ్మ: పవన్ కల్యాణ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలుగు మన మాతృభాష అమ్మ అయితే, హిందీ మన పెద్దమ్మ లాంటిది" అని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకల్లో పవన్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఆయన హిందీని రాష్ట్ర భాషగా సమర్థిస్తూ, దాని ప్రాముఖ్యతను గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హిందీని "రాష్ట్ర భాష"గా అభివర్ణించారు, ఇది భారతదేశంలోని వివిధ సంస్కృతులను, భాషలను ఒక కామన్ థ్రెడ్‌గా కలుపుతుందని పేర్కొన్నారు. "మన దేశంలో వివిధ సంస్కృతులు ఉంటాయి.
అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుంది. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు? హిందీని ప్రేమిద్దాం, మనదిగా భావిద్దాం." అని పిలుపునిచ్చారు. హిందీని నేర్చుకోవడం ద్వారా భారతీయులు మరింత బలపడతారని, ఇది జాతీయ సమైక్యతకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. "హిందీ నేర్చుకోవడం అంటే మన ఉనికిని కోల్పోవడం కాదు, మరింత బలపడటం" అని పవన్ స్పష్టం చేశారు. ఇంగ్లీష్ నేర్చుకోవడం వలనే కదా ఐటీ రంగంలో అందిపుచ్చుకోగలిగాం. అలాంటిది దేశం మొత్తం మీద ఎక్కువ శాతం జనాభా మాట్లాడే హిందీ భాష నేర్చుకోవడం వల్ల ప్రయోజనమే కానీ నష్టం వచ్చే పరిస్థితి ఏం లేదన్నారు.
తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం వంటి భారతీయ భాషలను మాతృభాషలుగా గౌరవించాలని, అయితే హిందీని "పెద్దమ్మ" లాంటి భాషగా భావించాలని సూచించారు. ఇంట్లో మాతృభాషను మాట్లాడవచ్చని, కానీ రాష్ట్ర , దేశ సరిహద్దులను దాటినప్పుడు హిందీ రాష్ట్ర భాషగా ఉపయోగపడుతుందని అన్నారు.



హిందీపై రాజకీయాలు చేయడం సరికాదని, కొందరు దీనిని రాజకీయ అస్త్రంగా ఉపయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. విదేశీయులు భారతీయ భాషలను నేర్చుకుంటున్న సమయంలో, భారతీయులు హిందీపై భయం లేదా ద్వేషం చూపడం దురదృష్టకరమని అన్నారు. "ఒకవక్క విదేశీయులు మన భాషలు నేర్చుకుంటుంటే, మనకు మన హిందీ భాషపై ఎందుకు భయం, ద్వేషం చూపిస్తున్నామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.
ఉదాహరణకు సినిమాల పరంగా చూసుకుంటే సౌత్ ఇండియన్ సినిమాలలో 31 శాతం శాతం సినిమాలు హిందీలో డబ్ అయ్యి ఆదాయం వస్తుంది. ఇలా వ్యాపారాలకు హిందీ కావాలి, నేర్చుకోడానికి మాత్రం హిందీతో ఇబ్బందేంటి అని పవన్ ప్రశ్నించారు. ఖుషీ సినిమాలో ఏ మేర జహా అని ఎందుకు పెట్టాలంటే అప్పట్లోనే నాకు హిందీ భాష పైన ఉన్న గౌరవం. ఒక తెలుగు సినిమాలో హిందీ పాట పెట్టాల్సిన అవసరం ఎందుకు ఒచ్చింది అంటే మాతృ భాష తెలుగు ఐతే రాష్ట్ర భాష హిందీ ఇది చెప్పడానికే చేసాను అలా అని తెలిపారు. తమిళనాడు, కర్ణాటకతో పాటు మహారాష్ట్రలోనూ హిందీ వివాదం ఉంది. ఈ క్రమంలో పవన్ కల్యాణ్ హిందీని రాష్ట్ర భాషగా, జాతీయ సమైక్యతకు సాధనంగా సమర్థిస్తూ, మాతృభాషలకు గౌరవం ఇవ్వాలని సూచించడం ఆసక్తికరంగా మారింది.

## రాజాసింగ్ సేవలకు థ్యాంక్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది. ఈ మేరకు సమాచారాన్ని ఆయనకు పంపించింది. దీంతో రాజాసింగ్ ను ఇక భరించడం కష్టమని బీజేపీ డిసైడయిందని అనుకోవచ్చు. ఎమ్మెల్యే పదవికి ఆయన రాజీనామా చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు లేఖ ఇవ్వాలని ఇప్పటికి బీజేపీ పెద్దలు స్పష్టం చేశారు.
రాజాసింగ్ తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయాలని భావించారు. అయితే తన అనుచరులను కొందరు బెదిరించారని, నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ అసంతృప్తితో 2025 జూన్ 30న ఆయన బీజేపీ పార్టీ సభ్యత్వానికి మరియు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. రాజాసింగ్ పార్టీలో సీనియార్టీని పట్టించుకోలేదని, కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని గతంలో పలుమార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ బీజేపీ నాయకత్వం, ముఖ్యంగా కిషన్ రెడ్డి , బండి సంజయ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు.
రాజాసింగ్ జూన్ 30, 2025న తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సమర్పించారు. ఈ లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు పంపగా, జూలై 11, 2025న రాజాసింగ్ రాజీనామాను పార్టీ అధిష్ఠానం ఆమోదించింది రాజాసింగ్ 2014, 2018, 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గం నుంచి బీజేపీ




తరపున పోటీ చేసి విజయం సాధించారు. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా 2022లో బీజేపీ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారు, కానీ 2023 అక్టోబర్‌లో ఎన్నికలకు ముందు సస్పెన్షన్ ఎత్తివేశారు. రాజాసింగ్ గతంలో కూడా 2017, 2018, 2021లో వివిధ కారణాలతో రాజీనామా ప్రకటనలు చేసినప్పటికీ అప్పట్లో ఆయనను పార్టీ నేతలు బుజ్జగించారు. కానీ ఆ సారి రాజీనామా ఆమోదించి ఇక ఆయనను భరించలేమన్న సంకేతాలు పంపారు.
రాజాసింగ్ రాజీనామా తెలంగాణ బీజేపీలో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఆయన క్రమశిక్షణారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర నాయకత్వం ఆగ్రహంగా ఉంది. మరో వైపు ఆయన ఏ పార్టీలోనూ చేరే అవకాశాలు లేవు. ఆయనను చేర్చుకునేందుకు అన్ని పార్టీలు సంశయిస్తాయి. గతంలో శివసేన తెలంగాణ శాఖ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఏ శివసేన బాధ్యతలు తీసుకుంటారో ఆయనకే క్లారిటీ ఉండదు. అందుకే ఆయన ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. సొంత పార్టీ పెట్టుకుంటారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.



## బోనాల పండుగ ముందస్తు ఏర్పాట్లపై బీఆర్ఎస్ విజ్ఞప్తి

**మేడిపల్లి, విశాలభారతి:**
బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

**వాజేడు, విశాలభారతి:**
ములుగు జిల్లా వాజేడు మండలంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం వాజేడు మండల పరిధిలోని ఏడుజర్లపల్లి పంచాయతీ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారపు సర్వేశ్వరరావు అధ్యక్షతన పార్టీ జెండా ఆవిష్కరించి. నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు సమావేశంలో మాట్లాడుతూ.. .కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి యువతను తీసుకువచ్చి పార్టీని మరింతగా బలపరిచి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం మోగించే విధంగా అందరూ కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు. ఏడుజర్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బట్ట శ్రీకాంత్, ఉపాధ్యక్షులు కొండ గొర్ల వెంకటేష్, కార్యదర్శి చెన్నం నవీన్, కోశాధికారి వాసం ఆదినారాయణఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మాజీ సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ, పార్టీ నాయకులు కన్నెబోయిన నరసింహారావు, చెన్నం మోహన్ రావు, చెన్నం సరబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 5 రూపాయలకే అల్పాహారం

**స్టేట్ బ్యూరో, విశాలభారతి:**
తెలంగాణలోని రేవంత్ సర్కార్.. ఇందిరమ్మ క్యాంటీన్లను తెచ్చేందుకు రెడీ అవుతోన్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరం అంతటా ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచి.. వాటి ద్వారా పేద వారికి అతి తక్కువ ధరకే అనగా కేవలం 5 రూపాయలకు రుచికరమైన, నాణ్యమైన అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు రెడీ చేస్తోంది. త్వరలోనే నగర వ్యాప్తంగా ఇందిరమ్మ క్యాంటీన్లను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుతం నగరవ్యాప్తంగా మధ్యాహ్నం వేళ రూ.5కే భోజనం పెడుతూ.. పేద వారి కడుపు నింపుతున్న అన్నపూర్ణ క్యాంటీన్లనే.. ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చనున్నారు. ఇకపై వీటిల్లో మధ్యాహ్న భోజనంతో పాటుగా ఉదయం పూట టిఫిన్ కూడా అత్యంత తక్కువ ధరకే అందించేందుకు రేవంత్ సర్కార్ ముందుకు వచ్చింది.

| మెనూలో ఉన్న టిఫిన్ లిస్ట్ రోజు వారిగా ఇలా ఉండబోతుంది |
| --- |
| 1వ రోజు: మిల్లెట్ ఇడ్లీ (3), సాంబార్, చట్నీ/పొడి |
| 2వ రోజు: మిల్లెట్ ఉప్మా, సాంబార్, మిక్స్ చట్నీ |
| 3వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ |
| 4వ రోజు: ఇడ్లీ (3), సాంబార్, చట్నీ |
| 5వ రోజు: పొంగల్, సాంబార్, చట్నీ |
| 6వ రోజు: పూరీ (3), ఆలూ కూర్మా |

దీనిలో భాగంగా ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా అందించబోయే టిఫిన్లకు సంబంధించి.. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) మెనూ సిద్ధం చేసింది. వీటిల్లో ఇడ్లీ, పూరీ, ఉప్మా, పొంగల్‌తో పాటుగా మిల్లెట్ టిఫిన్లు కూడా అందించనున్నారు. జీహెచ్ఎంసీ నిర్ణయం మేరకు.. ప్రజల నుంచి ఒక్కో టిఫిన్‌కు కేవలం రూ.5 మాత్రమే వసూలు చేయనుంది. జీహెచ్ఎంసీలో వడ్డించే టిఫిన్‌కు సాధారణంగా రూ.19 ఖర్చవుతుండగా.. జనాల నుంచి రూ.5.. మిగతా రూ.14 ఖర్చును ప్రభుత్వమే భరించేందుకు సిద్ధమవుతుంది.
హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ రూపొందించిన టిఫిన్ మెనూను అమలు చేయనున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిల్లెట్ ఆహారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రోజుకో రకమైన అల్పాహారాన్ని.. అత్యంత తక్కువ ధరకే సామాన్యులకు అందించనున్నారు. ఈ మెనూలో భాగంగా 6 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో రకం టిఫిన్ వడ్డించనున్నారు.
ఇందిరమ్మ క్యాంటీన్లలో వడ్డించే ప్రతి టిఫిన్‌కు సరిపోయేలా ఖచ్చితమైన గ్రాముల వారీగా పదార్థ పరిమాణాలూ నిర్ణయించారు. ఉదాహరణకి మిల్లెట్ ఇడ్లీ తీసుకుంటే.. ఒక్కో ఇడ్లీ 45 గ్రాములు, సాంబార్ 150 గ్రాములు, చట్నీ 15 గ్రాములుగా ఉండనుంది. ఇందిరమ్మ క్యాంటీన్ల కోసం జీహెచ్ఎంసీ 139 ప్రాంతాల్లో కొత్త కంటైనర్లను ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం మొత్తం రూ.11.43 కోట్ల ఖర్చు చేయనున్నారు. ఈ క్యాంటీన్‌లలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను పాటిస్తూ, పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యం. పేద, మధ్య తరగతి ప్రజల కోసం రూపొందించిన ఈ పథకం.. వారికి తక్కువ ధరకే ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని అందించడంలో మైలురాయిగా నిలవనుంది అంటున్నారు అధికారులు.

## దివ్యాంగులు భగవంతుని ప్రతిరూపాలు

**సికింద్రాబాద్, విశాలభారతి:**
దివ్యాంగులు భగవంతుని ప్రతిరూపాలని, వారు అపారమైన ప్రతిభ కలిగి ఉంటారని బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్ అన్నారు. శుక్రవారం దివ్యాంగుల కోసం భారత ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో కిషన్ రెడ్డి సారధ్యంలో నామాల గుండు బిఎన్ఆర్ గార్డెన్ లో దివ్యాంగుల పరికరాల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భరత్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగులకు మొదటి నుండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంతో సహాయ సహకారాలు అందించారని వీరి హక్కుల కోసం ఢిల్లీలో పోరాటం చేశారని భరత్ గౌడ్ తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు దివ్యాంగులకి నేరుగా కిషన్ రెడ్డి అందించే వారిని భరత్ గౌడ్ తెలిపారు. దివ్యాంగుల కోసం నిరంతరం భారతీయ జనతా పార్టీ ముందుంటుందని అన్నారు. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం వారి బాగోగులు కోసం మేము ఎప్పుడు సిద్ధమని కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. వారికి అవసరమైన పరికరాల ఎంపిక కార్యక్రమంలో సహకరించిన సిబ్బందికి, పార్టీ నాయకులకు మేకల సారంగపాణి కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఈ అవసరం ఉన్న ఎల్లవేళల సేవలందిస్తామని మేకల సారంగపాణి అన్నారు. దివ్యాంగుల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, కనకట్ల హరి, వెంకటేష్ గౌడ్, ప్రభు గుప్తా, పోచయ్య యాదవ్, ఆకారం రమేష్, గణేష్ ముదిరాజ్,శారద, మేకల కీర్తి హర్ష కిరణ్, డివిజన్ అధ్యక్షులు ఈ వీ నరేష్ , ఆదర్శ ముదిరాజ్, సాయి గౌడ్, రాము వర్మ, హనుమంత ముదిరాజ్, సౌందర్య, అనూష, భానుమతి,మంజుల, నాగరాణి, శ్రీదేవి, మమత, యాదమ్మ, అజయ్ నాయుడు, బిక్షపతి, శ్యామ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు ఉప్పలకు ఆహ్వానం



ఎల్బీనగర్, విశాలభారతి: బోనాల పండుగ సందర్భంగా నాగోల్ శ్రీ మహంకాళి మరియు పోచమ్మ బోనాల పండుగ కు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా నాగోల్ లోని ఉప్పల క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తకి ఆహ్వానం అందజేసిన నవ చైతన్య యువజన సంఘం నాయకులు ప్రదీప్, బంటి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పార్కు సమస్యను పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టండి

**ఎల్బీనగర్, విశాలభారతి:**
హస్తినాపురం నార్త్ ఎక్స్టెన్షన్ కాలనీలో పార్కు స్థలం కోర్టు పరిధిలో ఉన్నందున తక్షణమే జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదులతో మాట్లాడి సమస్యను తొందరగా పరిష్కరించి పార్కును అభివృద్ధి చేయాలని క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ ఆదేశానుసారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కలిసి విన్నవించినట్లు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ ను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. రాబోయే బోనాలు, వినాయక చవితి పండుగలను వివిధ కాలనీ ల పరిధిలో ఉన్న దేవాలయాలలో కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు నిధులు మంజూరు చేసి ఆయా కాలనీలో రోడ్లు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 14వ వార్డులో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని 14వ వార్డు నందు తడి,పొడి చెత్త హానికరమైన చెత్త ను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కమిషనర్ జి.వెంకట్రాం రెడ్డి సూచించడం జరిగింది.వార్డులోని ప్రజల యొక్క సమస్యలు డ్రైనేజీ,నీటి,పారిశుద్ధ్య సమస్యలను అవార్డు తాజా మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ వివరించడం జరిగింది.దానికి మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి స్పందిస్తూ అవార్డు సంబంధిత అధికారులకు సమస్యలను పరిశీలించి,పారిశుద్ధ,మంచి నీటి సమస్యలు 24 గంటలలో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ భావన సంఘాల ఆర్పి సభ్యులు,సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,వార్డ్ ఆఫీసర్ ధనమ్మ,టీఎంసీ కవిత,ఇఇ రేణు కుమార్,బీసీ మల్లికార్జున్, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.



## తడి పొడి చెత్తపై ప్రజలకు అవగాహన

**బోడుప్పల్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఐఐసిటి కాలనీలో తడి చెత్త,పొడి చెత్త వేరు చేయు విధానం,కంపోస్టు తయారు చేయు పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ శైలజ,స్థానిక మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రత,ఇంటిలో తడి పొడి చెత్తలను వేరు చేసే పద్ధతులను వివరించారు.అనంతరం మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఐసిసిఐ కాలనీ అధ్యక్షులు వసంతరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి ,సెక్రటరీ నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, రుద్రధాస్,ముకేశ్ మరియు పబ్బ సత్యనారాయణ మరియు కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.



## త్వరలో అందుబాటులోకి రానున్న మీధాని కాలనీ పార్క్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మీధాని కాలనీలో అత్యాధునిక హంగులతో, ఆహ్లాదకరమైన వాతావరణం లో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను కార్పోరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అతి త్వరలోనే పార్క్ అభివృద్ధి పనులు పూర్తయితాయని, హయత్ నగర్ డివిజన్ సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా డివిజన్లోని పలు కాలనీలో పార్కుల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, అదేవిధంగా పార్క్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు అంజయ్య గౌడ్, తిరుమల రెడ్డి, యాది రెడ్డి, రమేష్ రెడ్డి, రాజా శేఖర్ రెడ్డి, జంగా రెడ్డి, శేఖర్ రెడ్డి, సురేష్‌తోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



## మైసమ్మ అమ్మవారికి శాలివాహన సంఘ బోనాల జాతర

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండలంలోని మల్కాపురం గ్రామ అందోల్ మైసమ్మ అమ్మవారి బోనాల బ్రాహ్మోత్సవల సందర్భంగా శుక్రవారం రోజు మల్కాపూర్ లోని శాలివాహనులు మొదటి బోనాలు తీశారు.ఈ సందర్భంగా మహిళలు అంగరంగ వైభవంగా బోనాలు తీసి అమ్మవారికీ మొక్కులు సమర్పించుకున్నారు.ఈ ఆ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ సమస్త జీవనాలి సుఖ సంతోషాలతో ఉండాలని సమయానికి వర్షాలు కురవాలని పాడి,పంట సల్లగా ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షులు వెంకటేష్,రామలిగేశ్వర దేవాలయం చైర్మన్ మల్కాజ్గిరి బాబు,మాజీ ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,గంగాపురం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలని మంత్రులు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో రూ. 12.70 కోట్ల నిర్మించబోయే 30 పడకల ఆసుపత్రి భవనానికి, మాడ్గుల వద్ద కోనాపూర్ నుండి మాడ్గుల వరకు , మాడ్గుల నుండి దేవరకొండ రోడ్ వరకు రూ.70 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ డబుల్ లైన్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర మంత్రులు, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అంబేద్కర్, జ్యోతిరావు పూలే, చాకలి ఐలమ్మ విగ్రహాలకు, మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో భాగంగా నేడు మాడ్గుల వద్ద కోనాపూర్ నుండి

- మాడ్గుల మండల కేంద్రంలో రూ. 12.70 కోట్లతో 30 పడకల ఆసుపత్రి
- మాడ్గుల నుండి దేవరకొండ రోడ్డు వరకు రూ.70 కోట్ల వ్యయంతో డబుల్ లైన్ రోడ్డు రంగారెడ్డి జిల్లా మాడ్గుల
- మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం



మాడ్గుల వరకు మాడ్గుల నుండి దేవరకొండ రోడ్డు వరకు డబల్ లైన్ రోడ్ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, ఉచిత కరెంటు, రైతులకు రూ . 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ ముందు తీసుకెళుతున్నామని, సన్న బియ్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు జీరో బిల్లు కరెంటు ఇస్తున్నామన్నారు. బీసీ కులగణన చేపట్టి 42 శాతం చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి శాసన సభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యూజీడీ అభివృద్ధి పనులు వేగం పెంచాలి

- అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి
- కాలనీ వాసులతో కలిసి అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన



**మేడిపల్లి, విశాలభారతి:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మొదటి వార్డులో రూ.80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధికారులను కోరారు. కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే కాలనీ పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమ కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు, సుమ కాలనీ అధ్యక్షులు పన్నాభాయ్, ఖైసర్,అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్, శరత్, అనిల్, బాబూరావు, రామకృష్ణ రావు, జ్యోతి, శారదా తదితరులు పాల్గొన్నారు.

## నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నిక

**తిరుమలగిరి, విశాలభారతి :**
తిరుమలగిరి మున్సిపాలిటీ ఎక్స్ రోడ్ నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్సిపాలిటీ ఎక్స్ రోడ్ నాయి బ్రాహ్మణ అధ్యక్షునిగా జనగాం అనిల్ చంద్ర ,ఉపాధ్యక్షుడిగా జంపాల నరేష్ ,కార్యదర్శి గా జంపాల నగేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఎదుగుదల కోసం కృషి చేస్తామని అలాగే మా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నాచారం, విశాలభారతి: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో 5 లక్షల 50 వేల రూపాయలతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, స్థానిక నాయకులు బోదాసు లక్ష్మీనారాయణ, నాగారం బాబు, నాగరం చంద్రశేఖర్, మల్లేష్ గౌడ్, రమణ, లింగం, శ్రీనివాస్, అంజి, రాజేష్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆర్మూర్, విశాలభారతి:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వ్యాధులు రాకుండా ఉండవచ్చుని ఆశ వర్కర్ కొండూరు మీనా అన్నారు. నందిపేట్ మండలంలోని ఉమ్మేడ గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి ఆవరణలో ఉన్న నీటిని పారబోశారు, నీరు నిల్వ ఉండడం వలన లార్వాలు పెరిగి దోమలు ప్రభలు తాయని అన్నారు. దీనివల్ల వివిధ రకాల వ్యాధులు వస్తాయి కావున దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు.



## ఎస్ఓటి పోలీసులకు చిక్కిన గంజాయి ముఠా

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఒడిస్సా నుండి విశాఖపట్నం మీదుగా పూనే కు గంజాయి తరలిస్తున్న అంతర్రాష్ట్ర గాంజా ముఠాను విశ్వసనీయ సమాచారం ప్రకారం రాజేంద్రనగర్ జోన్ ఎస్.ఓ.టి పోలీసులు పట్టుకున్నారు.5 మంది వ్యక్తులను ఒక మహిళను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇట్టి విషయంపై రాజేంద్రనగర్ జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ పూణేకి చెందిన ప్రశాంత్ గణేష్,లత గణేష్ జాదవ్, సచిన్ దిలీప్, రోహన్, రాహుల్ బాబురావు, గౌరవ్ నాటేకర్,లు ఒక ముఠాగా ఏర్పడి రెండు కార్లలో ఒడిస్సా నుండి పుణె కి గంజాయిని రాజేంద్రనగర్ అవుటర్ రింగ్ రోడ్డు నుండి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం ప్రకారం రాజేంద్రనగర్ జోన్ ఎస్ఓటి పోలీసులు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ నెంబర్ 17 వద్ద రెండు వాహనాలను, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీర వద్ద నుండి రెండు కార్లు, 60 లక్షల విలువచేసే 108 కేజీల గాంజయి,6 సెల్ ఫోన్లు, 9,700 నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ప్రశాంత్ గణేష్, సచిన్ దిలీప్, రాహుల్ బాబు





రావు, గౌరవ్ నాటేకర్ నేరచరిత్ర కలిగి ఉన్నారని మహారాష్ట్రలో కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం
12.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## పెరుగుతున్న పేరూరు గోదావరి

**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి పేరూరు గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాలు కురవడం వల్ల నీటిమట్టం ఎక్కువ పెరగడంతో సమ్మక్క సారక్క బ్యారేజ్ 59 గేట్లు ఎత్తటంతో పేరూరు వద్ద గోదావరి 16 మీటర్లకు చేరు కొని వేగంగా పెరుగుతుండడంతో చంద్రుపట్ల, పేరూరు గ్రామాల మధ్య మర్రి వాగు బ్రిడ్జిపై నీరు చేరడంతో రవాణా సౌకర్యం బందు అయింది. అప్రపతమైన అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక జారీ చేశారు.



# మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పెద్ద అంబర్పేట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటు చేయడం జరిగింది. అబ్దుల్లాపూర్మెట్ లెజెండ్ హాస్పిటల్ తోపాటు ఆటోనగర్ విజయ హాస్పిటల్ వారి సారథ్యంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వారి సహకారం తో ఏర్పాటుచేసిన ప్రైమరీ ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది, కార్మికులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. పారిశుద్ధ కార్మికులు వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను డాక్టర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ ఎం రవీందర్ రెడ్డి, మేనేజర్ కిరణ్ కుమార్, ప్రైమరీ హెల్త్ సెంటర్ అబ్దుల్లాపూర్మెట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీప్రసన్న, కల్పన,సువర్ణ, హరీష్, సూపర్వైజర్లు చంద్రశేఖర్, యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్లు , ఏఎన్ ఎమ్స్, డాక్టర్ ఎ యాదగిరి ఎమ్మెస్ ఆర్తో, లెజెండ్ హాస్పిటల్ ఆటోనగర్ డాక్టర్ శ్యామ్, డాక్టర్ శివ, జి జ్యోతి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీనివాస్ అసిస్టెంట్ ఇంజనీర్, దశరథ్ శానిటరీ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికలు భాగంగా ప్రైమరీ హెల్త్ క్యాంపు సెంటర్
- ముఖ్యఅతిథిగా పెద్ద అంబర్పేట్ కమిషనర్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు



## మలేరియా ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరం

**వాజేడు, విశాలభారతి:**
వాజేడు మండల పరిధిలోని మలేరియా ప్రభావిత గ్రామాలు అయిన అరుణాచల పురం మురుమూరు తదితర గ్రామాలలో వైద్య అధికారి మహేందర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా రెండు పాజిటివ్ కేసులు రావడంతో వారికి అవగాహన కల్పించి మందులు అందించడంతోపాటు మనోధైర్యాన్ని కల్పించారు. కొప్పుసూరు గణపురం గ్రామాలలో వైరల్ ఫీవర్ ఉన్నందున దోమల మందు పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి మురుమూరు పంచాయతీ కార్యదర్శి, కార్తీక్, హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.



# హెల్త్ క్యాంపు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్

**కీసర,విశాలభారతి :**
నాగారం మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో బాగంగా 40వ రోజు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గోదుమకుంట వార్డు ఆఫీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 40వ రోజు జీనియ హాస్పిటాల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ హెల్త్ క్యాంప్‌లో నాగారం పురపాలకసంఘ సానిటేషన్ సిబ్బంది సహా 100 మందికి పైగా గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరంలో కంటి పరిక్ష,దంత పరిక్ష, ఇసిజి, షుగర్, బ్లడ్ ప్రెజర్ తదితర పరిక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించారు. అంతేకాక, అవసరమైన మందుల పంపిణీ స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. నాగారం పురపాలకసంఘ పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు,అభివృద్ధి పనుల్లో నిత్యం పాల్గొంటూ, కొత్తగా గుర్తించిన పనులను వివరించి నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ చర్య ద్వారా వార్డు స్థాయిలో అభివృద్ధి పనులు నమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ భాస్కర్ రెడ్డి,వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ. బాబు,అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు,బిల్ కలెక్టర్లు, మరియు జీనియ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




### కాంగ్రెస్ సర్కారు చారిత్రాత్మక నిర్ణయం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్కారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మైలార్దేవపల్లి లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో అభిమానం అన్నారు. వారి అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పిసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉండటం బీసీలందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.

### కూతురుకు ఇల్లు గిఫ్ట్ డీడ్.. కొడుకు పై మెయింటినెన్స్ కేసు

**మునుగోడు, విశాలభారతి:**
ఇల్లు ని కూతురు పేరు మీద గిఫ్ట్ డీడ్ చేసి తమను పట్టించుకోవడం లేదు తన ఇల్లు తనకి ఇప్పించాలని కొడుకు పై ఆర్డిఓ ఆర్డర్ తెచ్చుకున్న సంఘటన నల్గొండ జిల్లా మునుగోడు మండలం సింగారం గ్రామంలో వెలుగు చూసింది. బాధిత కుటుంబం శుక్రవారం గ్రామపంచాయతీ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. బాధితుడు కోడి రాములు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగారం గ్రామానికి చెందిన కోడి చంద్రయ్య తన కూతురు చండూరుకు చెందిన బుషిపాక (కోడి) అలివేలుకు 2018లో తాము ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని గిఫ్ట్ డీడ్ చేయడం జరిగిందన్నారు ఇటీవల నా తండ్రిగారైన కోడి చంద్రయ్య ఇల్లు తనదేనని ఆర్డిఓ గారికి తప్పుడు ఫిర్యాదు ఇచ్చి ఇల్లు ఖాళీ చేయాలని ఆర్డర్ తీసుకున్నాడని ఆరోపించారు 28 సంవత్సరాలుగా ఉమ్మడిగా నివాసం ఉంటున్న ఇంటిని తన తండ్రి తనకు తెలియకుండా చెల్లెలుకు పెళ్లికి ముందే గిఫ్ట్ డీడ్ చేయడమే కాకుండా పోలీసుల ద్వారా ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు ఉన్నారని చెప్పిన వినకుండా పదేపదే పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఇల్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఈ విషయంపై నల్గొండ సివిల్ కోర్టును ఆశ్రయించడంతోపాటు జిల్లా కలెక్టర్ అప్పీలు కు కూడా వెళ్ళామని వాస్తవాలు విచారించి తమకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.





# విశాలభారతి ఎఫెక్ట్.. కదిలిన యంత్రాంగం

**ఆర్మూర్, విశాలభారతి:**
రోడ్డు పైన గుంతలు నిలిచిన వర్షపు నీరు అనే కథనం గురువారం విశాల భారతి పత్రికలో ప్రచురితమైనది. ఈ కథనానికి నందిపేట్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు స్పందించి శుక్రవారం గుంతల పైన కాంక్రీట్, జిప్సం తో పూడిపించారు. చేసే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డుపైన గుంతలు నిలిచిన
**వర్షపు నీరు**

**ఆర్మూర్,విశాలభారతి:**
ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండల కేంద్రంలో ప్రధాన రోడ్డు పక్కన గల చాకలి ఐలమ్మ విగ్రహం వెనక ఉన్న రోడ్డుపూర్తిగా గుంతలు ఏర్పడి వర్షపు నీరు నిలుస్తుంది. ఈ రోడ్డు వెంబడి నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి, వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు వెంబడి బజార్ కొత్తూరు, ఉమ్మేడ, మాయాపూర్, బాద్గుణ సిహెచ్ కొండూరు మీదుగా అదిలాబాద్ జిల్లాకు ప్రయాణిస్తుంటారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. చరవాణిలో పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్ ను వివరణ కోరగా టెండర్లు పూర్తి కాగానే పనులు ప్రారంభించి రోడ్డును బాగు చేస్తామని తెలిపారు.









## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న పోలీసులు

**ఎస్ఐ ఊర సుజన్ కుమార్**

**దేవరుప్పుల, విశాలభారతి:**
దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన తీగల వెంకన్న అక్రమ ఇసుక రవాణా చేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక రావాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడును అని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది యాకేష్, దామోదర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్కారు చారిత్రాత్మక నిర్ణయం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ సర్కారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మైలార్దేవపల్లి లోని తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అంతకుముందు బీసీ రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీలంటే సీఎం రేవంత్ రెడ్డికి ఎంతో అభిమానం అన్నారు. వారి అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పిసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉండటం బీసీలందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ క్యాబినెట్ ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బీసీల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.




## అగ్రికల్చర్ వర్సిటీ స్నాతకోత్సవం వాయిదా

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం 55వ స్నాతకోత్సవం జులై 31కి బదులు ఆగస్టు 2వ తేదీ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈసి హెచ్ విద్యాసాగర్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సూచనలు, అడ్మిట్ కార్డు,డ్రెస్ కోడ్ తదితర వివరాలు త్వరలో విశ్వ విద్యాలయ వెబ్ సైట్ **www.pjtau.edu.in** లో అందుబాటులో ఉంచనున్నట్లు విద్యాసాగర్ తెలిపారు.



### కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించిన
## శ్రీ సిద్ధి వినాయక కాలనీ సంక్షేమ సంఘం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని శ్రీ సిద్ధి వినాయక కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి కాలనీలో భూగర్భ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణమునకు వారి సహాయ సహకారాలు అందించిన శుభ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ హయత్ నగర్ డివిజన్లోని ప్రతి ఒక్క కాలనీ అభివృద్ధి చేయడం తన యొక్క బాధ్యతని, రానున్న రోజుల్లో కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ శ్రీ సిద్ధి వినాయక కాలనీ మరింత అభివృద్ధి చేస్తానని వారు కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నాని, రాజు, చారి, రామ్ బాబు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సమస్యలపై మాజీ మేయర్ తోటకూర అజయ్‌కు వినతి పత్రం

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీ ఫేస్ టు లో సమస్యలపై డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జెన్న రాజు ఆధ్వర్యంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు దేవేందర్ నగర్ కాలనీ పేస్ టు వాసులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకు వస్తే అధికారులతో మాట్లాడి మీ సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని, అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ వర్కింగ్ ప్రెసిడెంట్, బైరుగొండ భూపాల్, బైరు మధు, బడిక సోములు, కర్రె బీరప్ప, సాయి, నాగరాజు, మాచర్ల రాజు, రాములు, హరిబాబు, సైదులు, రాజేష్, అనిల్,సోమయ్య, ఐలయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బస్ డ్రైవర్ నిర్లక్ష్యం.. తీవ్రంగా గాయపడ్డ విద్యార్థి



**కుషాయిగూడ, విశాలభారతి:**
స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఓ స్కూల్ స్టూడెంట్ తీవ్ర గాయాలపాలైన ఘటన కుషాయిగూడ పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కుషాయిగూడ, వాసవి శివా నగర్ రోడ్ మార్గమధ్యలో ఉన్న అక్షర ఇంటర్ నేషనల్ స్కూల్ లో, సుభాష్ చంద్ర నగర్ కాలనీకి చెందిన గోపిశెట్టి చైతన్య అనే స్టూడెంట్(6) చదువుతున్నారు. అయితే రోజూలాగే శుక్రవారం కూడా తన సైకిల్ పై వస్తుండగా అదే స్కూల్ కి చెందిన టీఎస్08యు1780 అనే నెంబరుగల బస్ ఢీ కొట్టడంతొ కుడి చెయ్యి తీవ్రంగా గాయపడింది. అది గమనించిన స్కూల్ సిబ్బంది వెంటనే సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. విషయం తెలుసుకున్న చైతన్య పేరెంట్స్, స్థానికులు వెంటనే స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు అక్షర స్కూల్ వద్దకు చేరుకుని చైతన్యపేరెంట్స్ డ్రైవర్ నిర్లక్ష్యంపై, స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ చేశారు. బాధితుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపారు.